నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | జూన్ 02, 2024 | www.navatelangana.com

పండగలు ఐక్యత ను కాపాడతాయి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ వనపర్తి రూరల్

గ్రామాలలో జరుపుకునే గ్రామదేవతల పండుగలు గ్రామంలోని ప్రజలందరికీ ఐక్యతను చాటు తాయని కలసికట్టుగా అందరూ నిర్వహించు కునే పండుగలు గ్రామ ప్రజల ఐక్యతను చాటు తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు శనివారం ఖిల్లా గణపురం మండలం మామిడమాడ గ్రామంలో కోట మైసమ్మ దేవాలయంలో ఉత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా కోటా మైసమ్మకు మహిళలు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్తులందరూ ఐక్యంగా ఉండాలని ఐక్యమత్యంతోనే ఎటువంటి అభివృద్ధి పనులైన చేసుకోవచ్చుని తెలిపారు. ఈ పండుగలు మన ఐక్యతను చాటుతా యని మనందరం కలిసి ఉన్నంత వరకు ఎటువంటి ఇబ్బందులు నైనా ఎదుర్కోవ చ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకట్రావు సాయిచరణ్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో నీరు నిల్వకుండా ముందస్తు చర్యలు

- వార్డులలో విస్తృతంగా పర్యటిస్తున్న చైర్మన్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలలో వర్షాకాలంలో వచ్చే నీటిని దారి మళ్లించి ఎక్కడ నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీతో కలిసి పట్టణంలోని విగ్నేశ్వర కాలనీ, టీచర్ కాలనీ, ఎర్రకుంట, కుర్వశెట్టి కాలనీ ,ఇస్మార్ట్ కాలనీ, పర్యటించారు చెరువులకు వచ్చే వరద నీటికి అడ్డంగా ఉన్న పాత చెత్తను తొలగించడం పనులు జరుగుతున్నాయని తెలిపారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ ఎక్కడ ఏ సమస్య ఉన్నా తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఆయన వెంట ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమస్యల్లో దివిటిపల్లి

- కాలనీ కట్టారు... మౌలిక వసతులు మరిచారు
- అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రెండు పడకల గదుల నిర్మాణం
- ఊరికి రోడ్డు లేదు బస్సు రాదు
- విద్య వైద్యం వసతులు లేవు

ఆ ఊరి పక్కనే జాతీయ రహదారి. 24 గంటలు ఆర్టీసీ బస్సులు నడుస్తాయి. కానీ ఆ గ్రామానికి బస్సు స్టేజి లేదు. వంద అడుగుల దూరంలో రైల్వే స్టేషన్ ఉంది. కానీ ఏ ఒక్క రైలు అక్కడ ఆపరు. మన గ్రామానికి ఆర్టీసీ బస్సు మాత్రం రాదు. ఉపాధి కోసం ఐటీ పార్కుతో పాటు అమర్ రాజా కంపెనీ, మెడికల్ కాలేజీ వంటి కంపెనీలు ఉన్నా స్థానికులకు ఉపయోగకాశాలు లేవు .1024 ఇండ్లున్న ఆ గ్రామంలో 3వేల మంది జనాభా ఉంటారు. వీరంతా జడ్చర్ల ,మహబూబ్ నగర్, భూత్పూర్ ముఖ్య పట్టణాలకు వెళ్లాలంటే ప్రైవేటు వాహనం లో వెళ్లాల్సిందే. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రెండు పడకల గదుల కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి కూతవీడు దూరంలో దివీటిపల్లి. గ్రామానికి అతి సమీపంలో రెండు పడకల గదుల నిర్మాణం చేశారు. దివిటీపల్లికి ఆమ్లెట్ గ్రామమైనప్పటికీ ఎన్టీఆర్ కాలనీ అనే పేరు పెట్టారు. మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ కాలనీ నిర్మాణానికి విశేష కృషి చేశారు. నూట నలభై గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ రెండు పడకల గదుల నిర్మాణాల విషయమై ఆయన అనేకసార్లు సమావేశంలో చెప్పారు. కోట్ల విలువైన ఆస్థి మీకు ఇస్తున్న. గతంలో ఏ పాలకులు ఇవ్వలేదు. జాతీయ రహదారి ఒకవైపు రైల్వే స్టేషన్ మరోవైపు ఐటీ పార్కు వల్ల ఈ ప్రాంతం విలువైనదిగా మారిందంటూ అనేకసార్లు గొప్పలు చెప్పిన మాజీ మంత్రి మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో





విఫలమయ్యారు. ఐదు సంవత్సరాల పాటు సుదీర్ఘకాలంగా కొనసాగిన రెండు పడకల గదుల నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. ఇంద్ర నిర్మాణం పూర్తి చేసినప్పటికీ ఎలక్షన్లలో లబ్ధి పొందాలన్న కారణంతో రెండు సంవత్సరాలపాటు లబ్ధిదారులకు ఇవ్వ కుండా చేశారు. డ్రిప్పు సిస్టం ద్వారా పారదర్శకంగా పంపిణీ చేస్తామన్న మంత్రి ఆయన అనుచరులు ఒక్కో ఇంటిని రెండు నుండి ఐదు లక్షల వరకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది. నకిలీల విచారణ పేరుతో ఇప్పటికీ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. అధికారులు చేస్తున్న సర్వే ఎవరు వ్యతిరేకించడం లేదు. కానీ గ్రామంలో మౌలిక వసతలు కల్పించడంలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మూడు వల జనాభాకు పైగా ఉన్న గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. కనీసం రోడ్డు మార్గం కూడా లేకపోవడంతో అనేకమంది కాలినడకన కాలనీకి చేరుకుంటున్నారు. పక్కనే రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ అక్కడ రైళ్ల ఆగవు.జాతీయ రహదారి నుంచి 24 గంటలు బస్సులు నడుస్తున్న బస్‌స్టాప్ లేదు.ముఖ్యంగా చిన్నపిల్లల విద్యాభ్యాసానికి ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ వ్యవస్థ ఆశ వర్కర్లు సైతం లెకపోవడం వల్ల అనేకమంది ఇబ్బందుల పాలవుతున్నారు. గ్రామంలో అంతర్గతంగా సీసీ రోడ్లు లేకపోవడం వల్ల ఇళ్లల్లో కి వెళ్లాలంటే భయమేస్తుంది. గ్రామ శుద్ధ కార్మికులు సరిగ్గా పని చేయకపోవడం వల్ల గ్రామం అస్తవ్యస్తంగా మారింది. ఇంత పెద్ద కాలనీలో వైద్యం విద్య వంటి మౌలిక సౌకర్యాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసి, ప్రజల సౌకర్యాన్ని తీర్చాలని ప్రజాసంఘాలు కోరుతున్నారు.

గ్రామానికి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత నిర్మించిన రెండు పడకల గదుల నిర్మాణాలు పేరు పెద్ద ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది. 1000 24 ఇండ్లు 3500 జనాభా ఉన్న ఈ గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం లేదు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు మహబూబ్‌నగర్ పట్టణానికి ఆటోలు వెళ్తున్నారు. విద్య వైద్యం సీసీ రోడ్లు వంటి సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలి.



కడియాల మోహన్,
సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు

సీసీ కుంట ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ఉపాధ్యాయుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దుష్పరాలాడుతున్న చిన్నచింతకుంట మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ వినతిపత్రం అందించారు.ఈనెల 29వ తేదీన మద్దూర్ ప్రాథమిక పాఠశాలలో పనులు చేస్తున్న ప్రధానోపాధ్యాయుడుపై దురుసుగా మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడిని అవమానించే రకంగా మాట్లాడారని వారు విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు.గతంలో కోయిల కొండలో పనిచేసినప్పుడు కూడా ఉపాధ్యాయుల పట్ల దురుసుగా మాట్లాడడం ఆత్మవిమానాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం ఆయనకు పొర పాటుగా మారిందని గుర్తు చేశారు. ఆయన ప్రవర్తన వల ఉపాధ్యాయులు ఎవరైనా ఏమన్నా చేసుకుంటే విద్యా శాఖ అనే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేష్,కె.రవికుమార్, రాష్ట్రకమిటీ సభ్యులుఎన్.కిష్టయ్య,జిల్లా కోశాధికారి వి.భాస్కర్,జిల్లా కార్యదర్శులు అజయ్,హేమంత్ కుమార్,సుదర్శన్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ద్రోహం చేసింది బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు ద్రోహం చేసిందని బీఆర్ఎస్ నాయకులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. 10 సంవత్సరాలు కేసీఆర్ పక్కలో ఉండి ఉద్యమకారులకు అన్యాయం చేస్తున్న ఎందుకు ప్రశ్నించలేదని ఆయన నిలదీశారు. ఆనాటి కళాకారులను ఎందుకు కేసీఆర్ గౌరవించలేదన్నారు. పది సంవత్సరాలు రాష్ట్ర గీతం లేకుండా కేవలం అందెశ్రీ పై కోపం తోటే కెసిఆర్ పని చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీది ప్రజా ప్రభుత్వమని ఇక్కడ నియంతలకు స్థానం లేదన్నారు.ఈ నియోజకవర్గంలో కూడా ఒక్క ఉద్యమకారుడికి నామినేట్ పోస్టులు ఇవ్వని శ్రీనివాస్ గౌడ్ నేడు కాంగ్రెస్పై విమర్శలు చేయడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ మల్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడే మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల ఫలితాలు



నవతెలంగాణ- బాలానగర్

కాంగ్రెస్ -బీఆర్ఎస్ మధ్య పోటాపోటీ. ఉదయం 8 గంటలకు ప్రారంభం కావున ఓట్ల లెక్కింపు ఎమ్మెల్సీ పదవి కోసం నవీన్ రెడ్డి, జీవన్ రెడ్డిల పోటీ మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో గత మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. మార్చి 28న పోలింగ్ నిర్వహించారు. 99.86 శాతం పోలింగ్ నమోదైంది. 1437 మంది ఓటేశారు. ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు మొత్తం 1439 మంది ఉన్నారు. ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు, 83 మంది జడ్పీటీసీలు, 888 మంది ఎంపీటీసీలు, 449 మంది మున్సిపల్ కౌన్సిలర్లు ఓటర్లుగా ఉన్నారు.2021లో ఉన్న మొత్తం ఓటర్ల కన్నా సంఖ్య కొంత తగ్గింది. ఇద్దరు మాత్రమే వేయలేదు... నాగర్ కర్నూలు పార్లమెంట్ పరిధిలో ఒకరు, మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ఒకరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయలేదు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో మధ్య ప్రచండ యుద్ధం మాత్రం జరిగింది. గోవా,బెంగళూరు, ఊటీ క్యాంపులు నెలకొన్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధనలక్ష్మి ఎరులై పారింది. డబ్బుతో పాటు బంగారు ఆభరణాలు ఇంకా ఎన్నో వస్తువులు గుమ్మత్తుగా ఓటర్లకు అభ్యర్థులు సమర్పించుకున్నారు. ఇక ఎన్నికలకు గోవా క్యాంపులు హైలెట్ గా నిలిచాయి.స్థానిక ప్రజాప్రతినిధుల ఆటపాటలు క్యాంపుల్లో సరదా సన్నివేశాలు రాష్ట్రమంతట ప్రసారం అయ్యాయి..



విభజన హామీలు,జాతీయ హోదాలు ఏమయ్యాయి..?

- అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య



నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ప్రభుత్వం గతంలో తెలంగాణ ఆంధ్ర విభజించినప్పుడు విభజన హామీలు ఇచ్చి మరచిపోయిందని, విభజన హామీలను 10 సంవత్సరాలైనా నేటికీ అమలు చేయలేదని, వాటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎం.వై.ఎస్ మినీ హాల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట అంజనేయులు అధ్యక్షతన రాజకీయ శిక్షణ తరగతులు మూడవ రోజైనా శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కల్పిస్తామని నేటికి జాతీయ హోదా కల్పించలేదని, వెంటనే జాతీయ హోదా కల్పించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నదని, ఈ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలని,మతోన్మాదచర్యలను ప్రజలందరూ ఖండించాలని కోరారు. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఆపాలన్నారు. భారత రాజ్యాంగ హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆరు హామీలు ఇచ్చిందని నేటికీ అవి అమలు కాలేదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల స్థలము ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు వెంటనే ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేటికీ విద్యుత్తు బిల్లులు 200 యూనిట్లు లోపు ఉన్నవారికి కూడా నేటికీ బిల్లులు ఇస్తున్నారని వాటిని వెంటనే జీరో బిల్లు ఇవ్వాలని కోరారు. అన్ని రకాల వడ్లకు రూ 500 /- లు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యానికి వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. కార్మికుల కు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు . షెడ్యూలు ఎంప్లాయిమెంట్స్ 73 పరిశ్రమలకు వెంటనే కనీస వేతనాలు సవరించి అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల్ జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎం.డి. జబ్బార్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, డి .బాల్ రెడ్డి, ఏ.లక్ష్మి , జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్, ఎం.రాజు,ఎస్ రాజు,ఆర్.ఎన్.రమేష్, వనపర్తి పట్టణ పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య, పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్,ఏ .రమేష్, పరమేశ్వర ఆచారి, ఉమా దేవి ,బిసన్న,నందిమల్లరాములు, బొబ్బిలి నిక్సన్ పాల్గొన్నారు.



సురేష్ శెట్టికి ఘన సన్మానం



నవ తెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పూరి సురేష్ శెట్టి డాక్టర్ పొందిన సందర్భంగా శనివారం జర్నలిస్టులు శాలువా కప్పి పూలమాలతో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జర్నలిస్ట్ అంబటి స్వామి, పూడూరు పవన్ కుమార్ మాట్లాడుతూ సురేష్ శెట్టి కరోనాకాలంలో కరోనా పేషెంట్ వద్దకు వెళ్లి మాస్కులు సరఫరా చేసి అన్నదానం శానిటైజర్ లను ఉచితంగా పంపిణీ చేశారు. కృష్ణపట్నం ఆనందయ్య మందును నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారని తెలిపారు. ఈయన వాసవి సేవా సమితి వాసవి క్లబ్ ద్వారా ఎన్నో సేవలు అందించాలని ఆయన నిస్వార్థ సేవకు గుర్తింపుగా తమిళనాడు లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టర్ పట్టా ఇచ్చి ఆయనను ఘనంగా సత్కరించారని వారన్నారు. ఉండడం గర్వకారణమని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని వారు ఆకాంక్షించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పని భారం తగ్గించాలి

- ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ

నవతెలంగాణ- వనపర్తి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనులను చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఈ సంవత్సరం తీవ్రమైన పని భారం పెరిగిందని, ఈ పని భారాన్ని తగ్గించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి పనిప్రదేశాలు పెరిగాయన్నారు. ఫోటో క్యాప్చర్ సిస్టం రావడం, మేట్ల వ్యవస్థ రద్దు చేయటం, వ్యవసాయంలో పని దినాలు తగ్గడం ఉపాధి పనికి వచ్చే కూలీల సంఖ్య పెరగడానికి కారణాలు అయ్యాయని తెలిపారు. నెట్ వర్క్ చాల గ్రామాలలో లేక పోవటం వలన వివిధ సమస్యలతో రోజువారిగా ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇన్ని సమస్యల దృష్ట్యా తక్షణమే మేట్ల వ్యవస్థ తీసుకురావాలని ఆయన కోరారు. ఫోటో క్యాప్చర్ నుంచి రద్దు చెయ్యాలన్నారు. నెట్ వర్క్ వచ్చె ఏర్పాట్లు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం జిల్లా నాయకులు సోమ్లా, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజు, యం.ఆంజనేయులు, యస్.అజయ్ పాల్గొన్నారు.



ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనాన్ని ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కిల్లే గోపాల్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ దేశాలపై అమెరికా సాగిస్తున్న ధమనకాండ, పెత్తనము, ఆంక్షలు, యుద్దాలను తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్ అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలోని కోడూరు గేటు దగ్గర మంగళవారం మండల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధమాన దేశాలపై అమెరికా సాగిస్తున్న ధమనకాండ, పెత్తనం, అంక్షలు, యుద్దాలను తక్షణమే ఆపాలన్నారు. సామ్రాజ్యవాద దేశాలను డిమాండ్ చేశారు.ప్రధానంగా పాలస్తీనా దేశం పైన గత సంవత్సరం కాలంగా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని అమెరికా ప్రోత్సాహంతోనే జరుగుతుందని. 1942లోనే పాలస్తీనా, ఇజ్రాయిల్ భూభాగాలను గుర్తించారన్నారు. ప్రస్తుతం పాలస్తీనా భూములను ఇజ్రాయిల్ ఆక్రమిస్తూ ప్రపంచంలో ఉన్న యూదులందరిని తెచ్చి పాలస్తీనా భూభాగాల్లో నివాసాలు ఏర్పాటు చేస్తుందని. ఇప్పటికీ పాలాస్తినా భూభాగాన్ని 25 శాతం పైన ఆక్రమించి యూదులను నివాసాల ఏర్పాటు చేసిందన్నారు. దీంతో సుమారు ఎనిమిది లక్షల పాలస్తీనా ప్రజలు ప్రాణభిక్షతో వలస వెళ్లారన్నారు.మేధావి వర్గమైన యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమాలు చేపడితే సామ్రాజ్యవాద పోలీసులు విద్యార్థులపై లాటి చార్జీలు నిర్వహించడం దుర్మార్గమన్నారు. 143 దేశాలు పాలస్తీనాకు మద్దతు పలికారని తెలిపారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ ,జపాన్ సామ్రాజ్యవాదా దేశాల అడుగులకు మడుగులొత్తే విధంగా మోడీ ప్రభుత్వ వ్యవహార ఉందని ఆయన ధ్వజమెత్తారు. రష్యా ఉయిక్రేన్ యుద్ధం కూడా అమెరికా ప్రోత్సాహంతోనే జరుగుతుందన్నారు. దీని విషయంలో భారతదేశం తటస్థ వైఖరి అవలంబించి. అమెరికా ఆంక్షలు పెట్టిన రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకోవడం మంచి పరిణామన్నారు. త్వరలోనే బ్రిటన్ దక్షిణ ఆఫ్రికాల లోను ఎన్నికల రాబోతున్నాయని తెలిపారు .భారతదేశం శ్రీలంక ,పాకిస్తాన్, బంగ్లాదేశ్ ,నేపాల్ తో సత్సంబంధాలు నేరపడం లేదని ధ్వజమెత్తారు. దేశంలో ఒక శాతం పెట్టుబడిదారుల దగ్గర 40 శాతం సంపద ప్రోగ్రవడం వల్ల తీవ్ర అసమానతలు పెరుగుతున్నాయని. ఒకవైపు ఇండియా ప్రపంచం లో ఐదో స్థానంలో ఉండి మూడో స్థానానికి వచ్చే అవకాశం ఉన్న ప్రపంచంలో కుటుంబాల ఆదాయంలో 141 స్థానంలో మన దేశం ఉందని. ఆకలి స్థానంలో 111వ స్థానంలో ఉందని, మహిళల్లో రక్తహీనత 45 శాతం ప్రజలు మనదేశంలోనే ఉన్నారని, 52 శాతం పిల్లలు తక్కువ బరువు గలవారు భారతదేశంలోనే జన్మిస్తున్నారని. ప్రపంచంలో 40 మంది దగ్గర మూడు శాతం సంపద ఉందని, సంపదలో సమాన పంపిణీ జరిగితే అసమానేతలు తగ్గుతాయని, సంపద ఉన్న వారికే రుణమాఫీలు 16 లక్షల కోట్ల రూపాయల అప్పులు మాఫీ చేశారని ,32 శాతం మందికి ఇండియాలో పౌష్టికాహార లోపం ఉందని తెలిపారు. 44 శాతం కుటుంబాలు నేటికీ వంట గ్యాస్ వాడడం లేదని వంట చేరుకునే వాడుతున్నారని, 40 శాతం కుటుంబాలకు గృహవసతీ లేదని, నిరుద్యోగ 8/ శాతం పెరిగిందన్నారు. దేశంలో 40 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లేవని ,ధరలు విపరీతంగా పెరిగాయని పప్పు ధాన్యాలపై 54శాతం ధరలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో సీపీ ఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, నాయకులు హన్మంతు, లింగం గౌడ్,కమ్మరి ఆంజనేయులు ,నర్సిములు, ఈశ్వరయ్య , డి కురుమూర్తి ,తదితరులు పాల్గొన్నారు .



-రోజుకు రూ 60, 70 అంతే మరి..! - పనిచేసే చోట వసతులు ఉండవు

ఉపాధి పనికి కూలి ఎంత..?

- పార గడ్డపార ఖర్చులు ఉండవు
- పని కొలతలు వాళ్ల ఇష్టానుసారమే
- ఉపాధి పనులు తీసేస్తారేమో..?





నవతెలంగాణ - బల్మూరు

మండలంలో ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించవలసిన ఈజీఎస్ సిబ్బంది అధికారులు ఎలాంటి వసతులు కల్పించడం లేదని కూలీలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఈజీఎస్ మొత్తం జాబ్ కార్డులు 6242 ఉన్నప్పటికీ 4843 కుటుంబాలకు పనులు కల్పించడం జరిగిందని ఈజీఎస్ అధికారులు తెలుపుతున్నారు. ఎక్కడ కూడా కనీస వసతులు కల్పించలేదని కల్పించినట్లుగా రికార్డులు సృష్టించుకుంటున్నారేమోనని.. ఆయా గ్రామాల కూలీలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పని ప్రదేశాలలో ఆయా పార్టీల వారు మరియు సిఐటీయు సిపిఎం నాయకులు వసతులు కల్పించాలని ఎన్నో సందర్భాలలో అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయా గ్రామాల యువకులు యువజన సంఘాల నాయకులు ఆందోళన చేస్తున్నారు. ఉపాధి కూలీలకు పార గడ్డపార నిర్వహణ ఖర్చులకు ఎవరు డబ్బులు ఇవ్వరని తామే స్వయంగా గడ్డపారను సరి చేసుకుంటామని పారకు కాడను కూడా మేమే చేసుకుంటామని తెలిపారు. పనిచేసే చోట పారా గడ్డపారతో పాటు వాటర్ బాటిళ్ల తట్టాబుట్టలను కూడా తామే తీసుకెళ్తామని తెలిపారు. పనికి వచ్చాక పని చేసే వరకే మా బాధ్యత అని ఆ పనులను ఎవరు కొలుసుకుంటారో ఎంత రేట్లు వేసుకుంటారో అంతా వారి ఇష్టమే అని అంటున్నారు. ఫలానా పనికి ఇంత అంటూ తమకు ఎవరు వివరంగా చెప్పారని ఇంత పని చేసినట్లయితే ఈ రేటు పడుతుందని వివరించేవారు ఎవరు ఉండరని తెలుపుతున్నారు. గతంలో పనులు చేసే వద్ద మెట్లు ఉండేవారని ఈ పనికి ఇంత కొలత అని చూయించేవారని మెట్ల వ్యవస్థను తీసేయడంతో తమకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. మెట్ల వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించినట్లయితే కూలీ చేసే చోట ఏ పనికి ఎంత అనేది వివరంగా తెలిపేందుకు మెట్లు సహకరిస్తారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పనులు ప్రారంభంలో పార గడ్డపార తట్ట బుట్ట నీళ్ల బాటిల్ టెంట్లు మెడికల్ కిట్లు వంటి అనేక సౌకర్యాలు కల్పించేవారని ఇప్పుడు ఏవి లేవని విచారం వ్యక్తం చేస్తున్నారు. గత అయిదారేయిన్లుగా ఇలా జరుగుతుందని రాను రాను ఈ కరువు పనులను కూడా తీసేస్తారేమో అంటూ కూలీలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పరులను పకడ్బందీగా అమలు చేయాలని గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు ఉపాధి పనులను మెరుగు పరచాలని ఆయా గ్రామాల కూలీలు అభిప్రాయపడుతున్నారు.



'వృత్తి నైపుణ్యాలు లేని వారి కోసం ప్రధానంగా.. గ్రామీణ ప్రాంత వ్యవసాయ రైతులు, వ్యవసాయ కూలీల కోసం 2005 సంవత్సరంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందని చెప్పవచ్చు. గ్రామాలలో వ్యవసాయ సీజన్ అనంతరం రైతులు రైతు కూలీలు పనులు లేక పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం జరిగేది. గ్రామాలలో ఉంటూ 100 రోజులపాటు అంటే మూడు నెలలు తమ ఊర్లలోనే ఉంటూ ఉపాధి పొందేందుకు ఉపయోగపడుతుందని పథకం అమలు సమయంలో చెప్పుకున్నారు. కొంతకాలం పాటు బాగానే ఉన్నా గత ఐదారేండ్లుగా ఉపాధి పనులు కాస్త ఉసూరుమంటున్నాయని, ఉపాధి హామీ చట్టాలు నీరు గారు ఉన్నాయని కూలీలకు సరైన కూలీ గిట్టక అన్యాయం జరుగుతుందని పలువురు ప్రజా సంఘాల వారు పార్టీల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువైన వైనంపై ' నవతెలంగాణ కథనం

పన్జేసేకాడ నీళ్లు దొరకవ్.



వాటర్ బాటలల్ల నీళు తెచ్చుకుంటం.కరువు పనికి పోతే నీళ్లు ఇస్తారంటే ఎప్పుడు ఇయరు.తాగనీకే నీళ్ళే ఉండవు. అట్లే పని చేసి పోతాం ఎండా కాలం పైసలు ఎక్కువ వస్తా యంట అవి ఇస్తలేరు.

- లక్ష్మమ్మ, ఉపాధి కూలీ

ఎంత చేసిన 60,70 రూపాయలే



ఎంత చేసిన 60,70 రూపాయలే పడతయ్. ఎవరు కూలి రేట్లు ఏస్తారో తెలువదు. వస్తాం పనిచేస్తాం పోతం అంతే. ఏ వారం పైసలు ఎప్పుడు పడతాయో తెలువదు.

- మైబల్లి, ఉపాధి కూలీ

ఎంత చేసిన గావే పైసల్.



వారానికి 1000 ,1100ల రూపాయలు గంతే పడతాయి. అవి కూడా రెండు మూడు వారాల కోసారి ఎండాకాలం పైసలు ఎక్కువ ఇస్తలేరు ఎందుకు మరి. గా పక్క ఊర్లల్ల కూలీ ఎక్కువ వాడు తుందంట. మాకెందుకు పడతలేదు.

- మణెమ్మ, ఉపాధి కూలీ

గప్పుడు పదేండ్ల కింద గడ్డపారలు ఇచ్చిండ్రు



మల్ల ఇయ్యలే. గడ్డపారలు మొనలు సరిపుచ్చనికే పైసలు ఇచ్చేది ఇప్పుడు ఇస్తలేరు. ఎండాకాలం చేసినందుకు ఎక్కువ పైసలు ఇస్తారంట అవి కూలి రేట్లలో కలపాలి.

- బాలస్వామి, ఉపాధి కూలీ

మట్టి పనులు చేస్తున్నప్పుడు తట్ట అవసరం.



తట్టలు ఇయ్యలేదు మేమే ఇంటి వద్ద నుంచి తట్టలు తెచ్చుకుంటాం.
కూలీ రెట్లు పెంచాలి ఎండాకాలంలో ఇచ్చే ఎక్కువ శాతం కూలీ రేటును ఇయ్యాలే.

- భారీ మామ్ ఉపాధి కూలీ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | జూన్ 02, 2024 | www.navatelangana.com



నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం

• రెవెన్యూ డివిజన్ అధికారి మాధవి

నవతెలంగాణ-అచ్చంపేట

నకిలీ విత్తనాలు అమ్మితే.. లైసెన్సులు రద్దు చేస్తామని రెవెన్యూ డివిజన్ అధికారి మాధవి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్యతో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఫర్టిలైజర్స్ దుకాణంలో నిలువ ఉన్న రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం తన ఛాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయిస్తే రైతులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. డివిజన్ పరిధిలో అధికంగా వరి, వేరుశనగ, కందులు, పత్తి పంటలను సాగు చేస్తారని, ప్రభుత్వం గుర్తించిన కొన్ని కంపెనీలకు చెందిన విత్తనాలను వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. వానకాలం సీజన్‌లో రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా మండలస్థాయిలో మండల వ్యవసాయ అధికారి, ఎస్సై, తహసీల్దార్ ముగ్గురు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

• మండల వ్యవసాయ అధికారి నర్మద



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి నర్మద అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాప్ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే సహించేది లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. ఫర్టిలైజర్ షాప్ యజమానులు తమ రికార్డులు సక్రమంగా మెయింటెన్ చేయాలని, రైతులకు అమ్మిన విత్తనాల వివరాలను రికార్డులో పొందుపరచాలని లేనియెడల చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను ప్రతి ఒక్క ఫర్టిలైజర్ షాప్ యజమానులు అమలు చేయాలని లేనిచో చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ముఖ్యంగా నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని, రైతులు కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ల రసీదులు ఫర్టిలైజర్ షాప్ యజమానుల దగ్గర తీసుకోవాలని, పంట దిగుబడి చేతికి వచ్చేవరకు రసీదులు భద్రపరుచుకోవాలని రైతులను కోరారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలో మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి వివిధ ఎరువుల షాపులను తనిఖీ చేస్తూ అందులో భాగంగానే శ్రీ భాగ్యలక్ష్మి ఏజెన్సీస్, అడిషనల్ ఆగ్రో రైతు సేవ కేంద్రం, యంగ్ ఫార్మసీ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, శ్రీ కనకదుర్గ ఏజెన్సీస్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే దశలో వివిధ రకాల విత్తనాలు పత్తి, కంది, జొన్న, శాంపుల్ (08) తీసి డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ ల్యాబ్ మలక్పేట్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో సిఐ శంకర్, మండలంలో కనకదుర్గ ఏజెన్సీస్ ఎస్ఎల్ అండ్ ట్రేడర్స్‌లో తనిఖీలు నిర్వహించారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన సల్వాది రాముడు, సల్వాది చేన్నమ్మ గత వారం రోజుల క్రిందట పొట్టకూటి కోసం నాగర్‌కర్నూల్ జిల్లా ఇంద్రకల్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న కోళ్ల షెడ్డు దగ్గర పని చేస్తుండగా దట్టమైన ఈదురు గాలులు రావడంతో కోళ్ల షెడ్డు గోడ కూలీ వారి మీద పడడంతో ఇద్దరు అక్కడికి అక్కడే మృతి చెందారు. విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వరరావుకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన ఆయన వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలిపి, రాముడు కుటుంబానికి రూ.6వేలు, 50 కేజీల బియ్యం బస్తాను, అలాగే సల్వాది చెన్నమ్మ కుటుంబానికి రూ.6వేలు, 50 కేజీల బియ్యం బస్తాను అందజేయాలని ఆయన గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య తెలపగా ఆయన మృతుల కుటుంబాల ఇండ్లకు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపి శనివారం అందజేశారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తలారి ఖాజ, వార్డ్ మెంబర్లు బాలయ్య, పరశురామ్, కాంగ్రెస్ నాయకులు గుర్రాల బాలయ్య, సల్వాది నాగరాజు, మొల్లకుంట గోపి, మొల్లకుంట సత్యం, మార్కంబావి రాజ, సల్వాది వెంకటయ్య, బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బోడ్రాయి ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలో శనివారం బొడ్రాయి పండగ ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ చాలీసా పూజలు

నవతెలంగాణ - వంగూరు

మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఘనంగా ఆలయ చైర్మన్ కోట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ చాలీసా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహాయంతో అన్నదానం నిర్వహించారు. హనుమాన్ విగ్ర ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో నాగభూషణం, యాదగిరిరావు, విష్ణుమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయుడు యాదగిరి, అంజన్ రెడ్డి, సాయిరాం, నామ లింగయ్య, చెక్కల యాదయ్య, రవీంద్ర చారి, బాలు, శేఖర్, మార్కొండయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా ఆపాలి

• మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం కిరాణా దుకాణాల యజమానులతో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని, ప్లాస్టిక్ నిత్యజీవితంలో భాగంగా మారిందన్నారు. ప్రతి ఒక్కరం పూర్తిగా దానిపైన ఆధారపడ్డామని, ఆ భూతాన్ని తరిమి కొట్టి ఆరోగ్యకరమైన జీవనం గడుపుదామన్నారు. ముఖ్యంగా కిరాణా దుకాణాల యజమానులు తమ షాపులకు వచ్చే ప్రజలకు ప్లాస్టిక్ కవర్లలో సామాన్లు వేసి పంపవద్దని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తాయని, వాటిని విపరీతంగా వినియోగించడం, ఎక్కడపడితే అక్కడ పడవేయడం మూలంగా ప్రకృతిపై ఆధారపడుతూ బతికే జీవులు ఆహారం కోసం నానా తంటాలు పడాల్సిన పరిస్థితితులు నెలకొంటాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకంను నిర్మూలించి, ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ యాదయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, కిరాణా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

చినుకు రాలక.. దుక్కుల పోతం సాగక..

• భరణి, రోహిణి బండలు పగిలే ఎండలు
• విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటే ఏమీ..?
• ఆలస్యం కానున్న ఖరీఫ్ సాగు
• రబీకి తప్పవేమో తిప్పలు
• ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులే..
• ఋతుపవనాల కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ - బల్మూరు

గతంలో ఏప్రిల్ మొదటి రెండు వారాల్లో తప్పుడు వర్షాలు ఉరుములు, మెరుపులు ఉండేవని ఈ ఏడాది నేటికి వానచినుకు జాడే కరువైందని మండలంలోని ఆయా గ్రామాల రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. చినుకు రాలక పోవడంతో వ్యవసాయ పొలాల్లో దుక్కుల పోతం కూడా చేసుకోలేకపోయామని వాన చినుకులు రాలందే వ్యవసాయ పనులు చేసేది ఎట్లా అంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నెలలో 15.8 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 2.6 మిల్లీ మీటర్లు వర్షం నమోదు అయిందని మే నెలలో 12.9 కి గాను 14 నమోదయిందని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. మార్చి చివరివారం ఏప్రిల్ మొదటి వారంలో భరణి కార్తె ఎండలు కాస్తూ ఏప్రిల్ రెండో మూడో వారాల్లో రోహిణి కార్తెలో ఎండలు బండలు పగిలేలా కాశాయని మధ్య మధ్యలో ఉరుములు, మెరుపులు వర్షాలు కురిసి గతంలో వాతావరణం చల్లపరిచేదని కానీ.. ఈ సారి అలా జరగలేదని పూర్తిగా ఎండలు మాత్రమే ఉన్నాయని చర్చించుకుంటున్నారు. మండలంలో సకాలంలో వర్షాలు కురిసినట్లయితే 12,006.20 ఎకరాలు సాగు అవుతుందని అందులో వరి 3675 ఎకరాలు, మొక్కజొన్న 256 ఎకరాలు, వేరుశనగ 6796 ఎకరాలు, జొన్న ఎనిమిది ఎకరాలు గతంలో సాగు అయినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈసారి కూడా అదే మోతాదులో రైతులు సాగు చేయవచ్చని అభిప్రాయపడుతున్నారు. విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని కావాల్సినవారు గుర్తించిన డీలర్ వద్ద విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని ఎన్నో చెబుతున్నారు. కానీ రైతులు మాత్రం వర్షాకాలం కోసం ఎదురుచూస్తున్నారని ఈసారి కాలం ఎట్లా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలకు ఎరువులకు చేసిన అప్పులు తీరితే సాలు అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలో నేటికీ వర్షపు జాడ లేకపోవడంతో ఈ సంవత్సరం కూడా ఖరీఫ్ సాగు ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగు పైననే రైతులు ఎక్కువగా ఆర్థికపరమైన ఆశలు పెట్టుకుంటారని కానీ సరైన వర్షాలు కురవకపోతే ఖరీఫ్‌లో పెట్టుకున్న ఆశలు ఆవిరైపోతాయని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగు ఆలస్యమైందంటే రాబోయే రబీ సీజన్‌లో కూడా వ్యవసాయ పనులకు ఆలస్యం అవుతుందని, దీంతో రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అనుకుంటున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసి ఆర్థికంగా అప్పులు చేసి నష్టపోయే కంటే ఖరీఫ్ సాగు చేయకుండా రబీసాగు కొరకే కొంత మంది రైతులు ఎక్కువ మొగ్గు చూపుతారని తెలిపారు. మే నెల చివరి వారంలో ఏప్రిల్ మొదటి రెండు వారాలలో కురవాల్సిన తప్పుడు వానలు మండలంలో ఈసారి కురవలేదని దీంతో ఎండల వేడి ఇంకా అలాగే ఉందని వ్యవసాయ పనులకు పొలం వద్దకెళ్లి పనులు చేయాలంటే చేయలేకపోతున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు రైతులు. రుతుపవనాల కోసం రైతులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నెల 11, 12 తేదీలలో రుతుపవనాలు సమృద్ధిగా వీచి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వారు తెలుపుతున్నప్పటికీ ఈసారి ఎలా ఉంటాయో వర్షాలు అంటూ రోహిణి కార్తె మధ్యలో వర్షాలు వస్తే వర్షాలు అంతగా రావని రైతుల అభిప్రాయం. ఇది ఏమైనా సకాలంలో వర్షాలు కోసి రైతుల ఆశలు నెరవేరాలని ఆశిద్దాం.

'అతివృష్టి లేదా అనావృష్టి.. ఖరీఫ్ కాలం రైతులకు కలిసొచ్చింది తక్కువే అంటున్నారు రైతులు. భూమిలో విత్తనాలు వేశాక.. మొలకలు పైకి మొలిచాక.. పంట చేలు పొట్ట కొచ్చాక.. పండిన పంటలు కోతకొచ్చాక.. పత్తితీత పనులు వచ్చాక ఎప్పుడో ఒకసారి ఇలాంటి సమయాల్లోనే అధికంగా అనుకోని వర్షాలు రావడం... లేదా వర్షాలు కురవక ఆయా దశలో చేలు ఎండడం. పంటల దిగుబడి తగ్గడం. పూర్తిగా ఎండిపోవడం లాంటివి జరుగుతూనే ఉంటాయని.. ఇది ఎవరు ఆపలేని ప్రకృతి సహజ కాలక్రమమని అనుభవ పూర్వకంగా రైతులు చర్చించుకుంటున్నారు. కానీ నేటికీ చినుకు రాలక దుక్కులు పోతం కాక సాగుకు రైతన్నలు దిగాలు చెందుతున్నారు.

లోక్ అదాలత్‌తో కేసులు పరిష్కరించుకోండి

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు



నవతెలంగాణ-కందనూలు

జాతీయ లోక్ అదాలత్‌తో కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పోలీస్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుంచి లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యాయని, మన జిల్లాలో రాజీ కుదుర్చుకునే కేసులు 8,287 కేసులు ఉన్నాయని, జూన్ 8న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేవిధంగా పోలీస్ అధికారులు, న్యాయశాఖ అధికారులు కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఇరు పార్టీలు రాజీ కావడం వల్ల సమయభావం డబ్బు తగ్గుతాయని కక్షలు, కార్పణ్యాలు నశిస్తాయని, ఇరువర్గాల వారు సంతోషంగా ఉంటారని, దీనివల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు ఇరు వర్గాల వారికి నచ్చజెప్పి రాజీకుదురుచుకునే విధంగా చూడాలని కోరారు. ఎక్సైజ్, విజిలెన్స్ ఎలక్ట్రిసిటీ, అధికారులతో మాట్లాడుతూ కాంపౌండింగ్ అయ్యే కేసులు అన్ని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. జూన్ 8న జరగబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్‌ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ సెక్రటరీ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మౌనిక, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.మమతా రెడ్డి, రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శ్రీనిధి, జిల్లా పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది దేవిక, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం : ఏఎస్పీ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్య మని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్ల యితే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని చెప్పారు. విద్యార్థినిలు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు, మహిళలు పనిచేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైన, బాలికలపై ఎవరైనా లైంగిక దాడులకు పాల్పడిన వెంటనే నిర్భయంగా షీ టీం పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఆయన తెలిపారు. షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని తెలిపారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలని, వాటిలో ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే ముందు వ్యక్తిగత భద్రతకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాల ని సూచించారు. నేరుగా సంప్రదించలేనివారు క్యూఆర్ కోడ్ ద్వారా లేదా 8712657676 ఫోన్ నెంబర్‌కు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లాలో షీ టీమ్స్ మే నెలలో అందిన 12 ఫిర్యాదులలో, 2-ఎఫ్ఐఆర్, 2-పెట్టి కేసులు, కౌన్సిలింగ్ ద్వారా 8 కేసులను పరిష్కరించామని తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

• సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్

నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ 10 ఏళ్ల పండుగను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం అధికారులు అన్ని ప్రణాళికలో సిద్ధం చేశారు. కానీ అచ్చంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు లేకపోవడంతో రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఫస్ట్ నుండి పరిస్థితులు ఉన్నాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మండిపడ్డారు. తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో అచ్చంపేట మున్సిపాలిటీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఏప్రిల్, మే నెల జీతాలు చెల్లించాలంటూ మున్సిపాలిటీ కార్యాలయం నుండి కార్మికులకు జీతాలు చెల్లించాలంటూ నినాదాలు చేసుకుంటూ అచ్చంపేట ఆర్డీఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్ఐ రాములుకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల మాట్లాడారు. అచ్చంపేట మున్సిపాలిటీ కార్మికులు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతం చెల్లించాలంటూ అధికారులను విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ఒక్కొక్కరికి రూ.14వేల నుండి రూ.15వేలు జీతం రావలసి ఉండగా మున్సిపల్ అధికారుల తప్పిదం వలన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.8వేల నుంచి రూ.9వేలు, రూ.10వేలు, రూ.11వేలు వాళ్ల అకౌంట్‌లో జమ చేశారన్నారు. కానీ వాస్తవంగా ఈ లెక్కల ప్రకారం ఒక్కొక్క కార్మికుడు రూ.3500 నుండి రూ.4వేలు నష్టపోతున్నారు. ఈ నష్టాన్ని సరి చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేసిన వాళ్లు ఈ నష్టాన్ని సరి చేయలేదన్నారు. అదేవిధంగా 30ఏండ్లుగా ట్రాక్టర్ నడిపిన డ్రైవర్‌ను డ్రైవర్ పోస్ట్ తీసేసి పార పని చేయాలంటే ఎలా చేస్తాడని ప్రశ్నించారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యను జటిలం కాకుండా పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల కార్మికులు సమ్మెబాట పట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సాయిలు, శంకర్, హుస్సేన్, పాండు, కృష్ణ, మహిళా కార్మికులు కృష్ణమ్మ, బాలమ్మ, అంజమ్మ, చంద్రమ్మ, వినోద, తదితరులు పాల్గొన్నారు.



రోగ నిరోధక శక్తి పెరుగుటకు వ్యాక్సిన్లు వేయించాలి

• జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవి నాయక్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుటకు వ్యాక్సిన్లు వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవి నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నాగర్‌కర్నూల్ ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఏ)ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవి నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా, పిల్లలకు రోగ నిరోధక శక్తి పెంపొందుటకు టీకాలను(వ్యాక్సిన్లు) వైద్య అధికారులు చెప్పిన సమయానికి వేయించాలని తల్లిదండ్రులను కోరారు. పుట్టిన పిల్లలకు వెంటనే నేషనల్ ఇమ్యునైజేషన్ షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లు(టీకా) ఇవ్వడం ద్వారా వివిధ రకాల ప్రాణాంతక వ్యాధుల నుండి పిల్లలు రక్షింపబడతారన్నారు. ఈ వ్యాక్సిన్లు పిల్లలకి ఇవ్వడం వలన పిల్లల్లో రోగ నిలవశక్తి పెరిగి, ప్రమాదకరమైన వ్యాధుల/జబ్బుల బారిన పడకుండా ఉంటారని, పిల్లల తల్లిదండ్రులు చెప్పిన సమయానికి వ్యాక్సిన్ వేయించకపోతే చిన్నారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంద న్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న ప్రతి తల్లిదండ్రులు కొంత సమయం కేటాయించి సకాలంలో వ్యాక్సిన్లు వేయించడం వలన పిల్లలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితం వారికి లభిస్తుందన్నారు. అందుకే ఎవరు కూడా వ్యాక్సిన్ విషయంలో అశ్రద్ధ చేయవద్దని, తమ సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పూర్తి వివరాలు తెలిపి వ్యాక్సిన్లు వేయించు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ, సుజాత, మహేశ్వరి, మానస, రేణుక, కామ్రాన్ నిసా బేగం, పాల్గొన్నారు.

ఆశావర్కర్ల పరీక్షను ఉపసంహరించుకోవాలి

• కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి
• ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి





నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఆశా వర్కర్లలకు పరీక్ష విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, అలాగే ఆశా వర్కర్లకు నెలసరి పారితోషికం రూ.18వేలు ఇవ్వాలని జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ బాలాజీ సింగ్‌కు ఆశా వర్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఆశా వర్కర్లకు డబ్బులు చెల్లించాలని, అసెంబ్లీ ఎన్నికల ముందు ఆశా వర్కరులు చేస్తున్న సమ్మె సమయంలో తమకు మద్దతు తెలిపి తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సమస్యలు పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు రూ.18వేలు నెలసరి వేతనం నిర్ణయించి ప్రతినెల రెండవ తేదీన ఇచ్చే విధంగా చూడాలన్నారు. అనేక సంవత్సరాలు నుండి పెండింగ్‌లో రిజిస్టర్లను తొందరగా ప్రింట్ చేసి ఆశాలకు అందించాలన్నారు. ఆశాలకు 50వేల ఇన్సూరెన్స్ సర్కులర్ జారీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఆశాలకు కూడా ఏఎన్ఎం, జీఎన్ఎం ప్రమోషన్ ఎక్స్‌పీరియన్స్‌ను బట్టి ఇచ్చే సౌకర్యం కల్పించాలని, మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న యూనిఫాములను వెంటనే ఇవ్వాలని, పారితోషికం లేని పనులను ఆశా వర్కర్ల చేత చేయించరాదన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియాస్‌ను వెంటనే చెల్లించాలన్నారు. అలాగే ఆశలకు ఆరు నెలల వేతనంతో పాటు మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బి.రాణి, ఏ.రేణుక, మాధవి, బాలేశ్వరమ్మ, శివలీల పాల్గొన్నారు.

తెలకపల్లి : ఆశ వర్కర్లకు పరీక్ష పెట్టే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పుష్ప అన్నారు. శనివారం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఇంచార్జ్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాధవి, చంద్రకళ, పుష్ప, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లతో కలిసి శనివారం వినతిపత్రాన్ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, మమత, జ్యోతి, సునీత, భీమమ్మ, ప్రసన్న, వెంకటమ్మ పాల్గొన్నారు.





'ఆశా వర్కర్లకు పరీక్షను రద్దు చేయాలి'

నవతెలంగాణ-మక్తల్

ఆశా వర్కర్లకు నిర్వహించే పరీక్షను రద్దు చేయాలని సీఐటీయూ యూనియన్ జిల్లా కో-కన్వీనర్ గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం అన్ని జిల్లా కేంద్రాల్లో ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో కర్ని మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిహేను ఏళ్లుగా ఆశ వర్కర్స్ గ్రామాల్లో, పట్టణాల్లో గర్భిణీలకు, పిల్లలకు అనేక సేవలందిస్తూ, ప్రభుత్వం నిర్వహించే వ్యాక్సిన్ కార్యక్రమం, టీబీ సర్వే, లెప్రసి సర్వే, బీఎల్ఓ డ్యూటీలు తదితర అనేక పనులు చేస్తూ కనీస వేతనానికి నోచుకోకుండా పనిచేస్తున్నారు. పనికి తగ్గ పారితోషకం అంటూ చేస్తున్న అన్ని పనులకు పారితోషకం ఇవ్వకుండా ఆశ వర్కర్లను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. ఆశ వర్కర్ల ఇబ్బందులకు గురి చేసే పరీక్ష విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆశ వర్కర్లను పెండింగ్ బిల్లులన్నిటిని వెంటనే చెల్లించాలని పనిభారం తగ్గించాలని, ఫిక్స్ వేతనం అమలు చేయాలని కోరుతూ ఈ మెమొరండం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ పీహెచ్‌సీ నాయకులు గోవిందమ్మ, అమీనా బేగం, ఇందిరమ్మ, సుజాత, లక్ష్మి, సావిత్రమ్మ అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు సామాజిక తనిఖీ



నవతెలంగాణ-ఊట్కూర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉట్కూరు మండలంలో 13వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభ మండల కార్యాలయంలో నిర్వహించారు. ప్రిసైడింగ్ అధికారిగా డీఆర్‌డీఓ రాజేశ్వరి వ్యవహరించారు. ఈ సామాజిక తనిఖీకి సంబంధించి మొత్తం 5 కోట్ల 49 లక్షలకు సంబంధించిన పనులకు ఆడిట్ జరగనుంది. ఇందులో కూలీలకు సంబంధించి 4 కోట్ల 83 లక్షలు, మెటీరియల్ సంబంధించి 66 లక్షలకు ఆడిట్ నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులకు సామాజిక తనిఖీ జరిగింది. 19 గ్రామ పంచాయతీలకు సభలో వివరాలు చర్చించగా మొత్తం రూ.32,222 సిబ్బందికి రికవరీకి వచ్చింది. ఇంకా తిప్రస్‌పల్లి, నిడుగుర్తి, అవసలోనిపల్లి, చిన్నపొర్ల నాలుగు గ్రామ పంచాయతీలలో డీఆర్‌డీఓ పున: సామాజిక తనిఖీకి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్, అంబుడ్స్ పర్సన్ నాగిరెడ్డి, ఎంపీఓ లక్ష్మీ నరసింహ రాజు, ఎస్ఆర్పీ నర్సయ్య, ఎస్ఆర్పీ ముత్తయ్య, ఏపీవో సత్య ప్రకాష్, ఈసీ మహిపాల్ రెడ్డి, గతంలో ఇక్కడ పనిచేసిన సిబ్బంది ఏపీవో శ్రీనివాస్, టీఏలు లక్ష్మారెడ్డి, మాణిక్ రావు, లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సీనియర్ మేట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ మండలం లింగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు వై.చంద్రశేఖర్‌ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో, మక్తల్ కాంప్లెక్స్ పక్షాన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు కలిసి పూలమాలలు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి అయిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ, నిస్వార్థంగా, లాభపేక్ష లేకుండా, ప్రత్యక్షంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించే వాడు ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు మాత్రమేనన్నారు. ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి, ఇంకో వైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ రెండింటికి సమన్యాయం చేసిన వ్యక్తి వై.చంద్రశేఖర్ అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా తన వృత్తి ధర్మాన్ని వృత్తిపట్ల నిబద్ధతను చూపుతూ ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది ప్రయోజనకరులగుటలో ఆయన సేవలు చిరస్మరణీయమని, భగవంతుడు భవిష్యత్తులో ఆయన ఆయురారోగ్యాలతో సుఖమయ జీవితాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయ మిత్రులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ అవతరణ దినం



నవతెలంగాణ-నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో సాయుధ పోలీస్ బలగాలు సెర్మోనియల్ గార్డ్ ఆఫ్ అనర్ రిహార్సల్స్ నిర్వహించారు. ఆర్ఎస్ఐ శివశంకర్ పరేడ్ కమండర్‌గా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, సాయుధ పోలీసు బలగాలు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ధరూర్

గద్వాల్ జిల్లా ధరూర్ మండలం కేంద్రంలో బుచ్చన్న కుమారు వివాహ వేడుకలో గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కారేన్న, దేవన్న, నాగన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీచుపల్లిలో హనుమాన్ జయంతి

నవతెలంగాణ-ఇటిక్యాల

ఎర్రవల్లి మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి, అదేవిధంగా జాతర సందర్భంగా వేల సంఖ్యలో భక్తులతో ఆలయంలో భక్తుల సందడి నేల్కొంది. జాతర పురస్కరించుకొని రెండవ శనివారం ఉదయం నుండి భక్తులు వివిధ ప్రాంతాల నుండి బీచుపల్లి క్షేత్రాన్ని చేరుకొని కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు.

స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వా ర్ గ్రామంలో నిర్వహించిన స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ను శనివారం ఎంపీడీవో ధనంజయ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం కాకముందే ఈనెల 5వ తేదీ లోపే సకాలంలో స్కూల్ యూనిఫామ్‌లు అందేవిధంగా చూడాలని సూచించారు. సెంటర్‌లో తయారు చేసిన స్కూల్ యూనిఫామ్ ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నిర్మల తోపాటు తదితరులు పాల్గొన్నారు.



పనులు నాణ్యతతో పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిపాదనలకు అనుగుణంగా పనులను నాణ్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గద్వాలలోని గంజిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మోమిన్ మొహల్లా ఉన్నత పాఠశాలల్లో చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మోమిన్ మొహల్లా పాఠశాలలో ఇదివరకే టాయిలెట్స్ ఉండగా కొత్తగా నిర్మించడం దేనికని అధికారులను ప్రశ్నించారు. పలు తరగతి గదుల పైకప్పు వర్షాకాలంలో కారే పరిస్థితులు ఉండడంతో వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు చేయకపోవడానికి కారణమేంటని అధికారులను ప్రశ్నించారు. ఆయా పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించకుండా కార్యాలయాల్లో కూర్చుని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారా అని ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసరమైన ప్రతిపాదనలు చేసిన సంబంధిత అధికారికి మెమో జారీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి మిగిలిన పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ విజయ్ కుమార్, మున్సిపల్ డీఈ సందీప్, ఏఈలు, ఉన్నారు.

ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి : కలెక్టర్

పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందేలా ప్రణాళిక అబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.

శనివారం గద్వాలలోని భీమ్‌నగర్‌లో ఉన్న ఏకరూప వస్త్రాల కటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.

వస్త్రాలను కట్ చేసేందుకు యంత్రాలను వినియోగిస్తుండడంతో త్వరితగ తిన పనులు పూర్తి చేయాలన్నారు. కట్ చేసిన వస్త్రాలను స్టిచ్చింగ్ చేసే కేంద్రాలకు సకాలంలో పంపించి పూర్తయిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు సకాలంలో అందజేయాలన్నారు.

పాఠశాలలో పున:ప్రారంభం కాకముందే విద్యార్థులకు యూనిఫామ్ లు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నర్సింగ్‌రావు, ఏపిడి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు : ఎస్పీ

నవతెలంగాణ-నారాయణపేట

సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని ఎస్పీ సూచించారు. అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి మీరు పెట్టుబడి పెట్టండి, మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అధిక లాభాలు పొందండంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసపూరితమైనదని గ్రహించాలని, ఎవరైన కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి, అది సైబర్ మోసం అని గ్రహించండని ఎస్పీ తెలిపారు. పే ఆప్స్‌లో రివార్డ్‌లు వచ్చినవి ఈ రోజే ఆక్టివేట్ చేసుకోండి అంటే ఆన్‌లైన్ మోసం అని తెలుసుకోండి. ఆన్‌లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసినప్పుడు మీ ఫోన్‌లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు, మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు. తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు. తస్మాత్ జాగ్రత్త అని ఆన్‌లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్‌సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి. సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930కి ఫోన్ చేయాలన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్‌లో కానీ ఇన్‌స్టాగ్రామ్‌లో కానీ ఫేస్ బుక్ లో కానీ వీడియో కాల్ చేసి ఫోటోలను న్యూడ్ ఫోటోలుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాం, ఫోటోలు పంపిస్తాం, యూట్యూబ్‌లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని, బ్యాంక్ డైటిల్స్, ఓటిపి, పిన్ నెంబర్ చెప్పాలని సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకమని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండని ఎస్పీ కోరారు.



స్త్రీ, పురుష సమానత్వంకై పోరాడుదాం

- పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మీ

నవతెలంగాణ-నారాయణ పేట / ధన్వాడ

స్త్రీ పురుష సమానత్వంకై పోరాడుదాం. లింగ వివక్షకు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడదాం, అని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. జూన్ 2, 3 తేదీలలో సూర్యాపేటలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులకు నారాయణపేట జిల్లా నుండి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు సామాజిక, మత, కుల, లింగ వివక్షత, శ్రమ దోపిడీకి గురవుతున్నారు. సాంఘిక దురాచారాలు, మతం మనువాదం, సనాతన ధర్మం, మహిళలను అణిచివేస్తుందన్నారు. సాంఘిక దురాచారాలకు



వ్యతిరేకంగా గురజాడ అప్పారావు, రాజా రామ్మోహన్ రావు సంఘసంస్కర్తలు ఎందరో వాటిని రూపుమాపే విధంగా కొత్త సమాజాన్ని వెలుగు చూడాలని భావించారు. ఎన్నో దారుణాలు మహిళలపై అవమాన సంఘటనలు, నేటికీ ఇంకా కొనసాగునే ఉన్నాయన్నారు. గుజరాత్, మణిపూర్‌లలో అనేక దారుణాలు జరిగాయి. బేటి బచావో బేటి పడావో, నిర్భర భారత్, వికసిత భారత్, అచ్చేదిన్ అనే నినాదాలు దేశంలో మోడీ పేదరికం నుంచి దూరం చేయలేకపోయారన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు అత్యధికంగా పెరిగాయన్నారు. ప్రజాస్వామిక కార్పొరేషన్ అనుకూల విధానం వల్ల శ్రామిక మహిళలపై దోపిడీ కొనసాగుతూనే ఉందన్నారు. సమాజ మార్పు కోసం మహిళలు చైతన్యవంతంగా హక్కుల సాధన కోసం ఉద్యమించాలని, అనేక అంశాలపై ఈనెల 2,3 తేదీలలో సూర్యాపేటలో ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని (పీఓడబ్ల్యూ) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి నాయకులు బయలుదేరి వెళ్లారు. బయలుదేరి వెళ్లిన వారిలో నారాయణపేట పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కార్యదర్శి సౌజన్య, సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి జిల్లా నాయకులు మంజుల,సరళ,లక్ష్మి , కృష్ణవేణి, శాంతమ్మ లలిత, రాధమ్మ, చంద్రకళ, ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు బయలుదేరారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో ఉన్న వినతిపత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్రవంతికి శనివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వం ఆస్పత్రులలో కాంట్రాక్ట్ క్రింది ఏఎన్ఎంలు పనిచేస్తున్నారన్నారు. 2008 నుండి పనిచేస్తున్న



రాష్ట్ర ప్రభుత్వాలు వారిని రెగ్యులరైజ్ చేయడం లేదన్నారు. కనీసం గ్రాస్ శాలరీ కూడా పెంచడం లేదన్నారు. ప్రభుత్వాలు వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 800మందికి పైగా కాంట్రాక్ట ఏఎన్ఎం ఉద్యోగులు వివిధ ఆస్పత్రిలో పనిచేస్తున్నారన్నారు. కేవలం జోగులాంబ గద్వాల జిల్లాలోనే 200 మందికి పైగా ఏఎన్ఎంలు ప్రభుత్వ ఆస్పత్రులలో పని చేస్తున్నారన్నారు. చాలీచాలని వేతనంతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమను రెగ్యులరైజ్ చేస్తారని ఆశతో ఉన్న ఏఎన్ఎంలకు నిరాశ ఎదురయిందన్నారు. వారిని రెగ్యులరైజ్ చేయడంతో పాటు 5 నెలల ప్రసూతి సెలవులను కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నేటికైనా స్పందించి ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేసి, ప్రసూతి సెలవులను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జి.మణికుమార్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న, ఇటిక్యాల మండల అధ్యక్షులు సికిందర్, మండల నాయకులు ఆకేపోగు బీసన్న పాల్గొన్నారు.



పింఛన్లు, ఇండ్లు లేక..

ఒకటో వార్డులో ఉమ్మడి కుటుంబంలో ఉన్నవారు ఇల్లు సరిపోకపోవడంతో కొన్ని కుటుంబాలు అద్దె ఇండ్లు ఉండే పరిస్థితి నెలకొన్నది. చాలా కుటుంబాలు(సరైన) సరిపోయే ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇల్లు లేని వారిని గుర్తించి నూతన నిర్మాణం కోసం ఇల్లు మంజూరు చేయాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. మరోపక్క అర్హులైన వారు పింఛన్ల మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే దాదాపు 80మంది బీడీ కార్మికులు సంవత్సరాల తరబడి బీడీలు చుట్టుతున్న నేటి వరకు అర్హులైన బీడీ కార్మికుల పింఛన్లు మంజూరు కావడం లేదని బీడీ కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి ఒకటవ వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకటవ వార్డులో నెలకొన్న సమస్యలను పాలకులు, ప్రభుత్వ అధికారులు స్పందించి పరిష్కరించి ప్రజల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనులు జరిగినా దర్శనమిస్తున్న సమస్యలు

- అధికారులు పరిష్కరిస్తారని ఆశలో ప్రజలు

నవతెలంగాణ-ఊట్కూర్

అభివృద్ధి పనులు జరిగినా సమస్యలు మాత్రం ఫుల్‌గా దర్శనమిస్తున్నాయి. ఇంకా అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు దృష్టి వహించి సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవ ని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని ఒకటో వార్డులో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. దాదాపు 200 కుటుంబా లు ఉన్నాయి. వీటిలో 746 ఓటర్లు ఉన్నారు. 1వ వార్డులో సీసీ రోడ్డు, నూతన మురికి కాలువల నిర్మాణం పనులు, మురికి కాల్వలపై బెడ్లు వేయించడం, దాదాపు 6 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం, దాదాపు ఆరు ఐమా క్స్ లైట్లు ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు జరిగినా మరోపక్క సమస్యలతో ప్రజలు కుట్టుమిడుతున్నారు. బండగిరి ప్రాంతంలో మూడు సీసీ రోడ్లు, అలాగే పెద్ద పీర్ల గడ్డ ప్రాంతంలో మూడు సీసీ రోడ్లు అవసరం ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. సీసీ రోడ్లు లేని కారణంగా వర్షాకాలంలో వర్షపు నీరు చేరి రాక పోకలకు ఇబ్బందికరంగా మారుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.



బండగిరిలో మజీద్ సమీపంలో మురికి కాలువ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు.

అంగన్వాడీ సెంటర్‌కు భవనం లేకపోవడంతో గతంలో పాఠశాలలో అంగన్వాడీ సెంటర్ నిర్వహించేవారు. పాఠశాలకు గదులు సరిపోకపోవడంతో అంగన్వాడీ సెంటర్‌ను ఖాళీ చేయించినట్లు, దీనితో జడ్పీ హెచ్ఎస్ పాఠశాల వెనుక భాగంలో సెంటర్ నిర్వహిస్తున్నారని. దీంతో చిన్నారులకు అక్కడికి వెళ్లడానికి ఇబ్బందికరంగా మారిందని ఆ ప్రాంత ప్రజలు వాపోయా రు. వెంటనే అంగన్వాడీ సెంటర్‌కు సొం త భవనం మంజూరు చేయాలని ఆ ప్రాంత ప్రజలు అధికారు లకు విజ్ఞప్తి చేస్తున్నారు. నూతన నీటి వాటర్ ట్యాంక్‌కు కలెక్షన్ ఇవ్వకపో వడంతో నిరుపయోగంగా మారిందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

పోలీస్ స్టేషన్ సమీ పం నుండి బాలికల ఉన్నత పాఠశాల వరకు మురికి కాలువ నిర్మాణం పనులు జరిగాయి. బాలికల ఉన్నత పాఠ శాల నుండి గ్రామ పంచాయతీ భవనం సమీపం వరకు మురికి కాలువ నిర్మాణం పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎప్పుడు జరగని అభివృద్ధి చేయడం జరిగింది..



తమ వార్డులో ఏండ్ల తరబడి నెలకొన్న సమస్యలు సీసీ రోడ్డు మురికి కాలువలు నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం తదితర సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు కరోన రెండు సంవత్సరాలు ఇబ్బందులు ఎదుర్కొన్న వార్డ్ లో నెలకొన్న సమస్యలను మాత్రం తన వంతు పరిష్కరించడం జరిగిందన్నారు మరోసారి ప్రజల స్థానిక ఎన్నికల్లో అవకాశమిస్తే మరింత అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉండి వారి సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

- సమీ, ఒకటవ వార్డ్ తాజా మాజీ వార్డ్ మెంబర్

ఐక్యతకు నిదర్శనం గ్రామదేవతల పండుగలు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ వనపర్తి



గ్రామాలలో నిర్వహించుకునే గ్రామ దేవతల పండుగలు గ్రామ ప్రజలందరి ఐక్యతను చాటుతాయని, కలిసికట్టుగా అందరూ సంతోషంగా పండుగలు జరుపుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం ఖిల్లా ఘనపురం మండలం మామిడిమడ గ్రామంలో నిర్వహించిన కోట మైసమ్మ దేవాలయ ఉత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలకు ముస్తాబైన కలెక్టరేట్



వనపర్తి : తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంటలోని జిల్లా ఐడీఓసీ భవన సముదాయాన్ని అధికారులు అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం నిర్వహించనున్న పదవ ఆవిర్భావ రాష్ట్ర అవతరణ వేడుకల కోసం కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆదివారం ఉదయం 8:50 నిమిషాలకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కలెక్టరేట్ కార్యాలయానికి చేరు కుంటారు. అనంతరం 8:55 గంటలకు జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ వేడుకల ప్రాంగణానికి చేరుకొని అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. 9 గంటలకు జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం జిల్లా పోలీసు అధికారిని గౌరవ వందనం చేస్తారు. 9:05 గంటలకు నిమిషాలకు జిల్లా కలెక్టర్ సందేశాన్ని ఇస్తారు. 9:30 నిమిషాలకు కార్యక్రమం ముగుస్తుందని కలెక్టరేట్ కార్యాలయ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధి కూలీ రేట్లు పెంచాలని 6న కలెక్టరేట్

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ- వనపర్తి



ఉపాధి హామీ పథకం పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కూలీ రేట్లు పెంచాలని జూన్ 6వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, కార్యదర్శి ఎం ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సంఘం సభ్యులు శనివారం విడుదల చేశారు.

ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ లు ఇవ్వాలని, పని ముట్ల కు రోజూ 20 రూపాయలు ఇవ్వాలని, పని దినాలు, కూలీ రేట్లు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 6 వ తేదీన ఉదయం 11.30 గంటలకు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యస్. అజయ్, జిల్లా సహాయ కార్యదర్శి దేవన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. మౌలాలీ, జిల్లా సహాయ కార్యదర్శి వి.కృష్ణయ్య, జిల్లా నాయకులు సాయిలు, ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు పరీక్ష నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చుకోవాలి

- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్

కొత్తకోట మండల అధ్యక్షురాలు మంజుల



నవతెలంగాణ- వనపర్తి

ఆశా కార్యకర్తలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తకోట ప్రాథమిక ఆస్పత్రి ఎదుట ఆశా కార్యకర్తలు నిరసన తెలిపి డాక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు ఇస్తున్న పారితోషకాలకు 18000 పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించి, ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. 50 లక్షలు ఇన్సూరెన్స్ ను వెంటనే సర్క్యులర్ జారీ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలకు చెల్లించాలని, ఇస్తున్న పారితోషకంలో సగం పెన్షన్ చెల్లించాలని ఆమె కోరారు. మూడు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలన్నారు. ఆశలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రేణుక, చంద్రకళ, మంజుల, వరలక్ష్మి, ఇందిరా, స్వాతి, గీత, రజిత, కాంచన పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సీడీపీఓ తనిఖీ


నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్‌ను శనివారం సీడీపీఓ లక్ష్మమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లలో పౌష్టికాహారం ఎలా పంపిణీ చేస్తున్నారు. చిన్నారుల హాజరు పట్టికను, రికార్డులను తనిఖీ చేశారు. చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమాన్ని చేపట్టారు. పౌష్టికాహారం పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కమల, ఆయా రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..

- మూడు కార్లు ఢీకొని ఒకరు మృతి 4గురు కి గాయాలు

నవతెలంగాణ పెబ్బేరు



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారి పై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ వైపు నుండి గద్వాలకు వెళ్తున్న కారు రంగాపూర్ గ్రామ సమీపంలోని సంద్యాని హెూటల్ వద్ద అతివేగంతో వెళ్తూ డివైడర్ను ఢీ కొట్టి కర్నూలు వైపు నుంచి పెబ్బేరు వైపు వస్తున్న రెండు కార్లను ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వనపర్తికి చెందిన మాజీ కౌన్సిలర్ ఆవుల రమేష్‌కు తీవ్ర గాయాలు కాగా.. పట్టణంలోని ఓ పెట్రోల్ బంకు యజమాని బాదం పాండు శెట్టి(55) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదే క్రమంలో వెనక వచ్చిన మరో కారు కూడా ఈ ప్రమాదానికి గురి కాగా వారికి ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదానికి కారణమైన యువకులు గద్వాలకి చెందిన నిఖిల్ రెడ్డి, అఖిల్ రెడ్డి, రమేష్ లు హైదరాబాదు వైపు నుంచి గద్వాలకు వెళ్తూ మద్యం మత్తులో కారును వేగంగా నడుపుతూ డివైడర్ కు ఢీ కొట్టి మరో రెండు కార్లపై పడడంతో వారికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను నేషనల్ హైవే అంబులెన్స్ లో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పెబ్బేరు ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆయన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను సరి చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఖరీఫ్ లో రైతు రుణమాఫీ చేయాలని ధర్నా

నవతెలంగాణ- అమరచింత

ఖరీఫ్ సీజన్లో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు తక్షణమే రుణమాఫీ చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసులు అమలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అన్ని రకాల పంటల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని, వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు మినీ ట్రాక్టర్స్ 50 శాతంతో సబ్సిడీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకం ద్వారా రైతులకు ఏమాత్రం అందడం లేదని ఆయన ఆందోళన చెందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుండి ప్రకృతి విలేతానం చేస్తుందని వడగండ్ల వర్షంతో రైతులు అనేక రకాలుగా నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కూడా రైతులకు ఏమాత్రం పంట నష్టం ఇవ్వలేదని ఆందోళన చెందారు. తక్షణమే రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేష్, మహమూద్, చింతలన్న, సత్యన్న, భక్త రాజ్, ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఖరీఫ్ విత్తన వివరాలను వెల్లడించాలి : చంద్రయ్య



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు అందుబాటులో ఉన్న విత్తన వివరాలను రైతులకు వెల్లడించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె చంద్రయ్య జిల్లా కలెక్టర్ ను, జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పత్తి విత్తనాలు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆ ప్రభావం జిల్లా రైతులపై ఉందన్నారు. రైతులు వరి, వేరుశనగ ,మొక్కజొన్న ఆముదం, పత్తి, కంది తదితర పంటలు సాగు చేస్తానన్నారు. రోహిణి కార్తి రావటంతో బోర్ల కింద వరి నార్లు పోసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారన్నారు. జిల్లాలో రైతులు ఏ ఏ పంటలు ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారు, ఎంత విత్తనం అవసరం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న విత్తనం ఎంత అన్న వివరాలు ప్రకటించాలన్నారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిస్తే రైతుల్లో ఆందోళన ఉండదన్నారు.

కృత్రిమ కొరత సృష్టించి విత్తన డీలర్లు, వ్యాపారులు అధిక ధరకు రైతులకు అంటగట్టే ప్రమాదం తప్పుతుందన్నారు. నకిలీ, కల్తీ, విత్తనాలు నానాటికి పెరుగుతున్నాయని రైతులు నష్టపోతునే ఉన్నారన్నారు. మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ఎమ్మార్వోలు ప్రతినిత్యం విత్తన దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. విత్తనాలను అధిక ధరకు అమ్మకుండషాపుల వద్ద ధరలను నోటీసు బోర్డులపై పెట్టేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ, కల్తీ విత్తనాల అమ్మకం దారులు, బ్లాక్ మార్కెటీర్లపై పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువు కోసం జీలుగా, జనుము, పెసర విత్తనాలను 60 శాతం సబ్సిడీపై ఇస్తున్నామని చెబుతున్నారని జీలగ తప్ప ఇతర విత్తనాలు ఇవ్వటం లేదన్నారు. రైతుల డిమాండు తగ్గ పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీపీఐ గోపాల్పేట మండల మాజీ కార్యదర్శి శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్



నవతెలంగాణ- వనపర్తి

జూన్ 3 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ ఆదేశించారు. శనివారం వనపర్తిలోని అనూష్ అకాడమీ ఉన్నత పాఠశాల, చాణక్య ఉన్నత పాఠశాల ను ఆయన సందర్శించారు. పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. బెంచీలు, సిటింగ్ అరేంజిమెంట్, సి.సి. కెమెరాలు, మరుగుదొడ్లు, తాగు నీరు వంటి మౌళిక వసతులను పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

ప్రతి జీవినీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రకృతిలో జీవించే ప్రతి జీవిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామంలో విశ్వ వాణి గ్రామాభివృద్ధి సంఘం భవనంలో జన విజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 13 రోజులపాటు గ్రామంలోని వివిధ తరగతుల విద్యార్థులకు జరుగుతున్న సైన్స్ సమ్మర్ క్యాంపుకు పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న హెూంగార్డ్ సామాజిక కార్యకర్త చీర్ల కృష్ణసాగర్ హాజరై జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మన పరిసరాలలో జీవించే పాముల రకాలు విషపూరితమైన పాముల గురించి విద్యార్థులకు తెలిపారు. విష సర్పాలు కాటు వేసినప్పుడు కనబడేటటువంటి గుర్తులను కాటు వేసినప్పుడు వెంటనే తీసుకునే ప్రథమ చికిత్స జాగ్రత్తలు తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తల గురించి తెలియజేశారు. నాగుపాము నీటి పాము కట్లపాము రక్తపింజర వంటి పాములను ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కలిగించారు జీవవైవిధ్య పరిరక్షణలో పాముల పాత్ర చాలా గొప్పదని ఆయన వివరించారు ప్రతి ఒక్కరు నాలుగు మొక్కలను నాటాలని జీవవైవిధ్య పరిరక్షణ మన బాధ్యతని ఆయన గుర్తుకు చేశారు అనంతరం బివివి రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ సాగర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వవాణి గ్రామ అభివృద్ధి సంఘం సమన్వయకర్త ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, సంఘం అధ్యక్షులు నాగేంద్రం ప్రధాన కార్యదర్శి పుల్లా నాయక్ సొసైటీ సభ్యులు గోపాల్ సంఘ సభ్యులు వాసిద్ విద్యార్థులు పాల్గొన్నారు.

పదవి విరమణ పోలీసు అధికారులకు ఘన సన్మానం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి శనివారం జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఇంతవరకు విధులు నిర్వర్తిస్తూ 35 సంవత్సరాల విధులు నిర్వహించి క్రమశిక్షణతో పోలీస్ శాఖలు పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన పానగల్ ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి మదనాపూర్ ఏఎస్ఐ ఎస్ గోపాల్ రెడ్డి పెద్దమందడి హెడ్ కానిస్టేబుల్ ఎం చెన్నయ్య న్యూ జిల్లా ఎస్పీ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు ఆమె సూచించారు అనంతరం వారి యొక్క కుటుంబాల ఆర్థిక ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇకనుంచి మీయొక్క శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో అర్బనలు ఎస్పీ ఏ ఆర్ వీరారెడ్డి డి.ఎస్.పి. జె వెంకటేశ్వరరావు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు రిటైర్మెంట్ పొందిన వారి కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బడిబాట పై ప్రత్యేక సమావేశం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఈనెల 2 బడిబాట కార్యక్రమం ప్రారంభం సందర్భంగా శనివారం అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో లక్ష్మీదేవి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించి మండల స్థాయి అధికారులకు బడిబాట కార్యక్రమం పై ఎంపీడీవో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా ఉన్న గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలను బడికి రప్పించేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అంతకు ముందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించే అంశంపై అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో తాహసీల్దార్ జేకే మోహన్ ఎంఈఓ శ్రీనివాసులు సూపర్వైజర్ బాలమణి పోలీస్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి



నవతెలంగాణ కందనూలు

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని మునిసిపల్ కమీషనర్ నరేష్బాబు అన్నారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం కిరాణ దుకాణాల యాజమానులకు మునిసిపల్ కమీషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిత్య జీవితంలో భాగంగా మారిందని, దానిపైనే పూర్తిగా ఆధారపడ్డామని, ఆ భూతాన్ని తరిమికొట్టి ఆరోగ్య కరమైన జీవనం గడుపుదామని పేర్కొన్నారు. ముఖ్యంగా కిరాణ దుకాణ యాజమానులు తమ షాపులకు వచ్చే ప్రజలకు ప్లాస్టిక్ కవర్లలో సామాన్లను వేసి పంపరాదన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తాయని, వాటిని విపరీతంగా వినియోగించడం, ఎక్కడ పడితే అక్కడ పడేయడం మూలంగా ప్రకృతిపై ఆధారపడి బతుకుతున్న జీవులు ఆహారం కోసం తంటాలు పడాల్సిన పరిస్థితులు నెలకొంటాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ను నిర్మూలించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చి దిద్దాలని కోరారు. సమావేశంలో మేనేజర్ యాదయ్య, శానిటరి ఇన్స్పెక్టర్ మురళి, కిరాణ దుకాణ యాజమానులు ఉన్నారు.

విత్తనాల దుకాణంలో తనిఖీలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలలో వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ పలు విత్తనాల దుకా ణాలను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు విధిగా రసీదు ఇవ్వాలని దుకాణంలో ఏ ఏ రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ధరల వివరాలు స్టాక్ బోర్డుపై రాసి పెట్టాలని దుకాణం యజమానులకు ఆయన సూచించారు. కానీ తనిఖీలు నామ మాత్రమే చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నట్లు పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఎస్.పి.దేవరాజుకు అభినంధనలు

నవతెలంగాణ- ధరూర్



గద్వాల పట్టణానికి చెందిన ఎస్. పి.దేవరాజు తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య బేడ బుడగల జంగల వ్యవస్థాపకులు సిరిగిరి మన్యం,రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వీరప్ప లతో కలిసి శాలువా కప్పి అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తనపై నమ్మకంతో స్థానం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యుల నమ్మకాన్ని ఓముచేయకుండా కుల ప్రజల సమస్యలపై దృష్టి సారించి సేవలు అందిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుసూదన్ బాబు, మాల మహానాడు శ్రీనివాసులు, అమరావాయి కృష్ణారెడ్డి, ఎల్లప్ప, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, తుమ్మల నర్సింహులు, భాస్కర్ యాదవ్, కొటేష్,శేషంపల్లి నర్సింహులు, జయకృష్ణ, రామకృష్ణ, ఈశ్వర్, బోరుబండి వీరన్న,గంజిరాములు, శివరాజ్, బి.ఆర్.ఇమ్మనేయిల్, నర్సింహులు,జమ్మిచేడు రాము,రవి తదితరులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శ్రీ సత్య సాయి సేవ మందిరం రామ టాకీస్ ఎదురుగా నిర్వహించనున్నట్టు సత్యసాయి సేవా సమితి వారు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి వారు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి మండల పరిధిలోని కాశీంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగట్టు తండాలో రవి నాయక్ తండ్రి భోజ్య నాయక్ మరణించారు. ఈ విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు రవికిరణ్ స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డికి సమాచారం తెలుపగా వెంటనే ఆయన స్పందించి అభయాసం ద్వారా 5000 రూపాయల ను మండల పార్టీ అధ్యక్షునికి అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ రాములు, లోకేష్, బాలు నాయక్ ,హనుమంతు ,తిరుపతి నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు.

